క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పులివెందుల రూరల్ : పట్టణంలోని 33/11కె.వి. కోతి సమాధి సబ్‌స్టేషన్‌లో మెయింటెనెన్స్ కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ జగదీశ్వరరెడ్డి తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

వేములలో..

వేముల : 33/11కె.వి వి.కొత్తపల్లె సబ్‌స్టేషన్‌లో అన్ని ఫీడర్లలో మరమ్మతుల కోసం శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ జేఈ దినేష్‌కుమార్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కొత్తపల్లె సబ్‌స్టేషన్ పరిధిలోని దుగ్గన్నగారిపల్లె, అమ్మయ్యగారిపల్లె, కొత్తపల్లె, రంగోరిపల్లె గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

ఎర్రగుంట్ల : మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డులోని సుందరయ్య కాలనీలో శనివారం సాయంత్రం 3 గంటలకు నిర్వహించే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డిలు పాల్గొంటారని కౌన్సిలర్ భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎంపీడీఓగా బాధ్యతల స్వీకరణ

పెద్దముడియం : మండల అభివృద్ధి అధికారిగా జి.లక్ష్మినరసింహ్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం జిల్లాలో ఎంపీడీవోగా పనిచేస్తున్న ఈయనను పెద్దముడియం ఎంపీడీవోగా నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న వెంకటరమణయ్యను చిత్తూరు జిల్లాకు బదిలీ చేశారు.

చెన్నూరు తహసీల్దార్‌గా ప్రకాష్‌బాబు

చెన్నూరు : స్థానిక మండల తహసీల్దార్‌గా ప్రకాష్‌బాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన నంద్యాల జిల్లా మిడుతూరు తహసీల్దార్‌గా ఉంటూ బదిలీపై చెన్నూరుకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ పఠాన్ అలీఖాన్ తిరుపతి జిల్లా తహసిల్దార్‌గా బదిలీపై వెళ్లారు. ప్రకాష్‌బాబు మాట్లాడుతూ మండలంలో ప్రజా సమస్యలపై వచ్చే ఫిర్యాదుల పట్ల ఎప్పటికప్పుడు సిబ్బందితో చర్చించి వాటిని సత్వరమే పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు.

పూర్వ విద్యార్థి సాయంతో హాకీ కోర్టు ఏర్పాటు




హాకీ కోర్టుకు సిద్ధమవుతున్న మైదానం

ఎర్రగుంట్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పూర్వ విద్యార్థి జెక్కు చెన్నకృష్ణారెడ్డి హాకీ కోర్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారని ఆ పాఠశాల వృత్తి విద్యా ఉపాధ్యాయులు చంద్రఓబుళరెడ్డి తెలిపారు. శుక్రవారం జెసీబీ సాయంతో క్రీడా మైదానంలో చర్యలు చేపట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయరెడ్డి కోరిన మేరకు పూర్వ విద్యార్థి హాకి కోర్టును ఏర్పాటు చేస్తున్నారన్నారు.

8న ఉర్దూ అతిథి అధ్యాపక పోస్టుకు ఇంటర్వ్యూలు

వేంపల్లి : స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉర్దూ అతిథి అధ్యాపక పోస్టు కొరకు ఈనెల 8వ తేదీన కళాశాలలో ఇంటర్వ్యూ మరియు డెమో నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ యోగాంజనేయులు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు వారి విద్యార్హత సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు సిబ్బందిని సంప్రదించాలన్నారు.

రైతులు ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి



పంటను పరిశీలిస్తున్న అధికారులు

చెన్నూరు : రైతులు తాము సాగు చేసిన పంటలకు ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఐతే నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని కనపర్తి గ్రామంలో రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ రైతులు తాము వేసిన పంటలకు ఈ-పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే పంట నమోదు చేసుకున్న రైతులు ఈకేవైసీ చేసుకోవాలన్నారు. అదేవిధంగా చెన్నూరులోని రైతు భరోసా కేంద్రం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన అక్కడ ఉండే విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ అధికారి కే శ్రీదేవి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మేలు జరిగి ఉంటేనే మరో అవకాశం కల్పించండి

ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి



మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన నవరత్నాలలో భాగంగా వచ్చె సంక్షేమ పథకాల వల్ల ప్రజలు లబ్ధిపొంది ఉంటే వైఎస్సార్‌సీపీకి మరో అవకాశం కల్పించి ఎమ్మెల్యేగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం పట్టణంలోని 8 వార్డులో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ప్రజల వద్దకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై లబ్ధిదారులను కలిసి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను వైద్యవృత్తికి చెందిన వాడిని తనకు ప్రాణం పోయడమే తప్ప ప్రాణాలను తీయడం తనకు తెలియదన్నారు. గతంలో ఉన్న నాయకులు ఫ్యాక్షన్ ను ప్రొత్సహించారన్నారు. ఎప్పుడు ఎమి జరుగుతుందో అంటూ ప్రజలు భయపడేవిధంగా పాలన సాగించేవారన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎంపికైన నాలుగున్నర సంవత్సరాల కాలంలో చిన్న సంఘటనలు కూడా నియోజకవర్గంలో జరుగలేదన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రజలను ఈ విధంగా ఓట్లు అడిగిన దాఖలాలు లేవన్నారు. నియోజకవర్గంలో అత్యధికంగా చేనేత కార్మికులు వున్నారు. వారికందరికి ఏడాదికి రూ.24 వేలు వైఎస్సార్ నేతన్ననేస్తంతోపాటు, 50 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు పెన్షన్ ఇచ్చాడన్నారు. ప్రజలు వైఎస్సార్‌సీపీని గెలిపిస్తే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి చేసుకునే అవకాశం ఇవ్వాలంటూ ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు పోరెడ్డి మహేశ్వరరెడ్డి, మల్కిరెడ్డి హనుమంతరెడ్డి, హృషికేశవరెడ్డి, కత్తి శ్రీనివాసులరెడ్డి, కౌన్సిలర్ శ్రీరాములు, పోచిరెడ్డి, వేణు, బడిగించల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠువ్యాధి గ్రస్తునికి ఆర్థిక సాయం

బీసీ కాలనీలో కుష్ఠువ్యాధితో బాధపడుతున్న వనం గిరి అనే యువకుడికి వైఎస్సార్‌సీపీ నాయకుడు వల్లంబాయి హృషికేశవరెడ్డి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా రూ.3వేలు అందజేశారు.

జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి



ప్రభుత్వ పథకాల బుక్‌లెట్లను ప్రజలకు అందిస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల టౌన్ : ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ పాలన సాగిస్తోందని.. ఈ పాలనలో ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు వెలమవారిపల్లెలో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి ఎంత లబ్ధి పొందారో ప్రజలకు తెలిపారు. అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వారి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూర్చారన్నారు. ముఖ్యంగా ప్రతి పేదవాడికి ఆరోగ్యం అందాలన్న ఉద్దేశ్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పేదవాడు చదువుకుంటే అంతకు మించిన ధనవంతుడు ఉండరని.. విద్యకు సీఎం వైఎస్ జగన్ అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, కౌన్సిలర్ రంగనాయకులు, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, జేసీఎస్ ఇన్‌చార్జి పార్నపల్లె కిశోర్ చంద్రమౌళి, కౌన్సిలర్ కోడిరమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు రమేష్‌నాయుడు, శేఖర్ నాయుడు, డేనియల్ బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు ఇంటింటా ప్రచారం

వీరపునాయునిపల్లె : వీరపునాయునిపల్లె, యలంకూరుపల్లె, గార్లమిట్టపల్లె గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి ఇంటింటా ప్రచారం నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ రఘునాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, గృహ సారధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందజేత



ఆసుపత్రిలో భావమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ కిరణ్

కొండాపురం : మండల పరిధిలోని తాళ్లప్రొద్దుటూరు గ్రామానికి చెందిన దూదేకుల బావమ్మ కూలీ పనికి వెళ్లి సపోట చెట్టు మీద నుంచి కిందపడటంతో చేయ్యి విరిగింది. అనంతపురం జిల్లాలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సపొందుతోంది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ వలంటీర్ మలికిరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం అక్కడికి వెళ్లి పింఛన్ అందజేశారు. ఆమె వలంటీర్‌కు కృతజ్ఞతలు తెలిపింది. స్థానికులు వలంటీర్‌ను అభినందించారు.

సమస్యలుంటే తెలపండి

తొండూరు : గ్రామాల్లో ఏవైనా చిన్న చిన్న సమస్యలుంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని ఎస్ఐ లక్ష్మినారాయణ తెలిపారు. శుక్రవారం మండలంలోని సంతకొవ్వూరు గ్రామంలో బస్టాఫ్ వద్ద ఇరువర్గాల వారిని పిలిపించి ఏవైనా సమస్యలుంటే ఘర్షణలకు పాల్పడకుండా తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు. అలా కాకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, చట్టాన్ని అతిక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్తగా అన్ని గ్రామాల్లో ఇరువర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

రేపు ప్రముఖ వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ చర్మ వ్యాధుల వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్.సౌజన్య సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్‌ఫెక్షన్, మొటిమలు, బెదులు, దద్దుర్లు, చుండ్రు, బొల్లి, పెదాలు, నోట్లో పొక్కులు, సలిపిరి, తల్లి(అమ్మవారు), సభ్యం (శోభి), మాగురు (మంగు), అలర్జీ, ఆనెలు, కాళ్ల పగులుట, పులిపిర్లు, పేను కొరుకుట, జుట్టు వ్రాలుట, గోర్లు పుచ్చుట, ముఖం మీద మచ్చలు, చర్మంపై టీబీ, మచ్చలు, కుష్టు, ఇతర చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ క్రాంతికుమార్ మెదడు, వెన్నెముక, నరాలు, తిమ్మిర్లు, వంటి, ఒళ్లు నొప్పులకు వైద్య చికిత్సలు అందిస్తారన్నారు. అలాగే కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుంచి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి గుండె జబ్బుల సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ హరిత సరిగా నిద్ర లేకపోవడం, ముందులాగా పనిచేయలేకపోవడం, తలనొప్పి, ఆందోళనగా ఉండటం, టెన్షన్, దడ, చమటలు పట్టడం, భయంగా ఉండటం, ఆలోచనలు అదుపులో లేకపోవడం, మతి మరుపు, కుటుంబ కలహాలు, లైంగిక సమస్యలు తదితర సమస్యలకు వైద్య చికిత్సలు అందిస్తారన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

యాదవ ఆత్మీయ మహాసభను జయప్రదం చేయండి

చెన్నూరు : ఈనెల 4వ తేదీన కడప నగర శివారులోని డీఎస్ఆర్ ప్యారడైజ్ ఫంక్షన్ హాలులో నిర్వహించే కమలాపురం నియోజకవర్గ యాదవుల ఆత్మీయ మహా సభను జయప్రదం చేయాలని ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో యాదవుల ఆత్మీయ సభను నిర్వహించడానికి వైఎస్సార్ సీపీకి సంబంధించిన యాదవ నాయకులు నిర్ణయించారు. కమలాపురం నియోజకవర్గంలోని యాదవ సామాజిక వర్గానికి పంచాయతీ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పదవులు ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రవీంద్రనాథ్‌రెడ్డిని మూడోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.

ఈ ఆత్మీయ సభకు గ్రామపంచాయతీ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు యాదవ నాయకులు అందరూ పాల్గొంటారని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని యాదవ బంధువులందరూ ఈ ఆత్మీయ మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

తహసీల్దార్లకు సన్మానం

సింహాద్రిపురం : మండల తహసీల్దార్‌గా పనిచేస్తున్న మహబూబ్‌బాషా అన్నమయ్య జిల్లాకు బదిలీపై వెళ్లడంతో శుక్రవారం డీటీ వెంకటరెడ్డి, ఆర్ఐ షేక్షా, వీఆర్‌ఓలు, సిబ్బంది ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అలాగే నూతన తహసీల్దార్‌గా అన్నమయ్య జిల్లా కురబలకుంటలో పనిచేస్తున్న ఎం.భీమేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఆయనను సిబ్బంది సత్కరించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి వైఎస్ జగనన్నతోనే సాధ్యం



కొత్తగిరియంపల్లెలో ప్రచారం చేస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి

పెండ్లిమర్రి : రాష్ట్రాభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డిలు తెలిపారు. మండలంలోని కొత్తగిరియంపల్లె, తిప్పిరెడ్డిపల్లె, చీమలపెంట గ్రామ పంచాయతీల్లో రెండు టీమ్‌లుగా ఏర్పడి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, పాలతల చైర్మన్ నాగమల్లారెడ్డి, జెసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపీటీసీ నాగమల్లారెడ్డి, ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ చావలి శివ, వైఎస్సార్ సీపీ నాయకులు రామాంజనేయరెడ్డి, గౌరిశంకర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, సుబ్బిరెడ్డి, శ్రీనువాసులురెడ్డి, మహిధర్‌రెడ్డి, నాగసుబ్బారెడ్డి, పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

తొండూరు : స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈనెల 23వ తేదీవరకు దరఖాస్తులు చేసుకోవచ్చునని.. మార్చి 10వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. దరఖాస్తులు చేసుకునే విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు సిబ్బందిని సంప్రదించాల న్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్పెషల్ సర్వే



రామనపల్లెలో ఇంటింటి సర్వేలో పాల్గొన్న విద్యార్థినులు

చెన్నూరు : కడపలోని కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రామనపల్లెలో నిర్వహిస్తున్న ఏడు రోజుల స్పెషల్ క్యాంప్‌లో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఎన్ఎస్ఎస్ వలంటీర్స్‌చే స్పెషల్ సర్వే ఆఫ్ యూత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గ్రామస్తులతో ముఖాముఖి సంభాషించి 32 ప్రశ్నలతో కూడిన గ్రామ సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సలీంబాషా విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను, సాధారణ ఉద్యోగం లేని 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు గల కుటుంబ సభ్యుల వివరాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.విజయలక్ష్మిదేవి మాట్లాడుతూ ఈ సర్వేలో గ్రామీణుల స్థితిగతులను తెలుసుకుని ప్రతి కు టుంబం యొక్క వివరాలను నమోదు చేస్తామ న్నారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్ల యొక్క సేవల ను కళాశాల ప్రిన్సిపాల్, యూనివర్సిటీ జాతీ య సేవా సమితి సమన్వయకర్త డాక్టర్ ఎన్.వెంకట్రామిరెడ్డి ప్రశంసించారు.

జూదరుల అరెస్ట్

వల్లూరు : మండల పరిధిలోని మిట్టపల్లె గ్రామంలో శుక్రవారం ఐదు మంది జూదరులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ వెంకటరమణ తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు తమ సిబ్బందితో జూద స్థావరంపై దాడులు నిర్వహించి ఐదు మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.4,200 నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

జాతీయస్థాయి స్పీడ్ స్కేటింగ్ పోటీలలో విద్యార్థి ప్రతిభ



విద్యార్థి డి.కుమారస్వామి

పులివెందుల టౌన్ : గతనెల 28వ తేదీన తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరులో జరిగిన స్పీడ్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో జాతీయస్థాయి స్పీడ్ స్కేటింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో పులివెందులకు శ్రీవిద్యాధరి ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థి డి.కుమారస్వామి రజత పతకం సాధించాడు. తమ విద్యార్థి ప్రతిభపట్ల పాఠశాల సీఈఓ భానుప్రకాష్, కరస్పాండెంట్ నాగరాజు అభినందనలు తెలిపారు.

నువ్వు పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



నువ్వు పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి

వీరపునాయునిపల్లె : రబీ సీజన్‌లో సాగులో ఉన్న నువ్వు పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల వ్యవసాయ అధికారి శ్యామ్‌బాబుతో కలసి ఎన్.పాలగిరి గ్రామంలో సాగు చేసిన నువ్వు పంటను ఆయన పరిశీలించి రైతు సోదరులకు పలు సూచనలిచ్చారు. నువ్వు పంటలో ప్రస్తుత నెలకొన్న వాతావరణం దృష్ట్యా వేరుకుళ్లు తెగులు ప్రభావంతో మొక్కలు అక్కడక్కడా చనిపోతున్నాయన్నారు. దీన్ని కట్టడి చేయడానికి కార్బెండజిమ్ మరియు మాంకోజెబ్‌ను 2.5 మిల్లీ లీటరు లేదా హెక్సకోనజోల్ 2.5 మిల్లీ నీటికి కలుపుకుని మొదళ్లు బాగా తడిచేలా పిచికారి చేసుకోవాలని సూచించారు. బూడిద తెగులు కూడా ఆశించడంతో నివారణకు మైక్లోబుటానిల్ లీటరు నీటికి 1 మిల్లీ లీటరు కలిపి పంటపై పిచికారి చేసుకోవాలన్నారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు సంబంధించి నమోదు ప్రక్రియ పూర్తైందని 5325 మంది రైతులకు గాను 19021 ఎకరాల్లో పంటలు సాగు చేశారన్నారు. అందులో 4914 మంది రైతులకు ఈకేవైసీ పూర్తైందని మిగిలి ఉన్న రైతులు రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి సిబ్బందిని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ప్రసాద్‌నాయక్, రైతులు పాల్గొన్నారు.

నేడు చక్రాయపేటకు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి రాక

చక్రాయపేట : కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డిలు శనివారం మండలంలోని పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వస్తున్నట్లు మండల సమన్వయకర్త ఓబుళరెడ్డి తెలిపారు.

ఉదయం 6 గంటలకు నూతనంగా నిర్మించిన కొండవాండ్లపల్లెలో ప్రాథమిక పాఠశాల భవనం, మార్లెమడక వద్ద డి జిటల్ గ్రంథాలయ భవనం, ప్రాథమిక సహకార ప రపతి భవనం, చిలేకాంపల్లె వద్ద విద్యుత్ సబ్‌స్టేషన్, గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వె ల్‌నెస్ సెంటర్, పాలకేంద్రం, మహిళా శక్తి భవనం, ప్రారంభిస్తారన్నారు. అనంతరం 10 గంటలకు చక్రాయపేటలో శ్రీవేంకటేశ్వర, రాచరాయస్వామి కల్యాణ మండపాలను ప్రారంభిస్తారన్నారు. అనంతరం కల్యాణ మండపం వద్ద జరిగే వైఎస్ఆర్ ఆ సరా మెగా చెక్కు డ్వాక్రా మహిళలకు అందజేస్తారన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నే తలు, అభిమానులు, పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం



బీచువారిపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న అబ్బిరెడ్డి వీరారెడ్డి, పార్టీ నేతలు

వల్లూరు : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి సాధ్యమని వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్, మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని బీచువారిపల్లె, బీచువారిపల్లె ఎస్సీ కాలనీలో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పార్టీ నేతలతో కలిసి ఆయన ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల వివరాలను ఆరా తీశారు. ఒక పక్క అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తున్న జగన్ తిరిగి సీఎం కావాల్సిన అవసరం వుందని వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీ రవీంద్రనాథరెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటసుబ్బారెడ్డి, పార్టీ నేతలు నాగిరెడ్డి, మస్తాన్, పుల్లయ్య, రిటైర్డ్ ఎస్ఐ జగన్‌మోహన్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, రఘు, బాబు, బుజ్జి, సురేష్, సుబ్బరాయుడు, ఇందిరెడ్డి శంకర్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, నాగసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగనన్నదే



కమలాపురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కమలాపురం : ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగనన్నదేనని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్సీ పుల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ మస్తానయ్య, మాజీ సర్పంచ్ దేవదానం ఆధ్వర్యంలో బుధవారం 8వ వార్డులో, ఆర్‌వీఎస్ఆర్, కౌన్సిలర్ నిఖిల్‌రెడ్డి ఆధ్వర్యంలో 4వ వార్డులో ఇంటింటికి తిరిగి జగనన్నకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని పథకాలు ఏపీలో అమలు అవుతున్నాయన్నారు. ఈ పథకాలన్నీ తిరిగి రావాలంటే తప్పనిసరిగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను తిరిగి సీఎం చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాగేశ్వర్‌రెడ్డి, సుధీర్, జంగంరెడ్డి, విశ్వం, బాబ్జీ, మధు, కృష్ణారెడ్డి, శంకర్ రెడ్డి, పవన్, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు



ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

పులివెందుల రూరల్ : జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ ఆదేశాల మేరకు పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్ ఉత్తర్వుల మేరకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా శుక్రవారం మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ఎంవీఐ ప్రసాద్, అర్బన్ ఎస్ఐ హుస్సేన్, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, బైకు రైడర్లతో కలిసి పులివెందుల పట్టణంలోని కోర్టు సర్కిల్ నుంచి పూలంగళ్ల సర్కిల్ వరకు బైకు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. దేశంలో ప్రతి రోజు 28 మంది చొప్పున రోడ్డు ప్రమాదంలో హెల్మెట్ పెట్టకపోవడంవలన ప్రాణాన్ని కోల్పోతున్నారని తెలిపారు. ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్, వాహనదారులు షీట్ బెల్టు ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రయాణించాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం రామకృష్ణ, ఎస్ఐ హుస్సేన్, జేసీఎస్ కన్వీనర్ పార్నపల్లె కిశోర్, పోలీసు సిబ్బంది, ప్రయాణీకులు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ

పులివెందుల టౌన్ : పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో ఉన్న వికలాంగుల కమ్యూనిటీ భవనంలో శుక్రవారం దివ్యాంగులకు నిత్యావసర సరుకులను దివ్యాంగుల స్ఫూర్తి ప్రదాత వెంకటసుబ్బయ్య కుమార్తె పుట్టినరోజు సందర్భంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి, రోటరీపురం బాబయ్య, ఉపాధి హామీ పథకం ఏపీడీ సుబ్బారెడ్డి, వాటర్ షెడ్ ప్రాజెక్టు ఆఫీసర్ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

కమలాపురం : విద్యార్థులు తమ విద్యా దశలో జరిగే సదస్సులను సద్వినియోగం చేసుకుని మేధా సంపత్తి పెంచుకోవాలని సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ, పీజీ కళాశాల కరస్పాండెంట్ రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఆ కళాశాలలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ (ఐపీఆర్)పై రెండు రోజులుగా ఎకనామిక్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జరుగుతున్న సదస్సు శుక్రవారం ముగిసింది. సెమినార్ డైరెక్టర్స్ నాగేంద్ర, సాయిలక్ష్మీ లు మేధా సంపత్తి పెంచుకునే పద్ధతులపై అవగాహన కల్పించారు. ఇలాంటి సదస్సులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని, ఇలాంటి సదస్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కరస్పాండెంట్ తెలిపారు.